తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 190
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం 18-02-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి



# అసెంబ్లీలో సవాళ్లు.. ప్రతి సవాళ్లు...

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17**

తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన శ్వేత పత్రం అధికార, ప్రతిపక్షాల మధ్య సవాళ్లకు దారి తీసింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశ పెట్టిన శ్వేత పత్రం తప్పుల తడకగా ఉందన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు. గత ప్రభుత్వంపై బురద జల్లేందుకే దీన్ని సభలోకి తీసుకొచ్చారని ఆరోపించారు. అన్నింటినీ రుజువు చేసేందుకు తమకు సమయం కావాలని స్పీకర్కు హరీష్ రిక్వెస్ట్ పెట్టారు. దీనిపై మాట్లాడేందుకు మాత్రం హరీష్కు కేవలం 30 నిమిషాల సమయం మాత్రమే కేటాయించారు. అభూతకల్పనలతో బీఆర్ఎస్పై తప్పుడు ఆరోపణలు చేసేందుకే సత్యదూరమైన పత్రాన్ని సభలో ప్రవేశ పెట్టాలని విమర్శించారు హరీశ్రావు. ఇది శ్వేత పత్రం కాదని.. అబద్ధపు పత్రమని కామెంట్ చేశారు. మిడ్మానేరు విషయంలో మంత్రి చెప్పిందంతా అబద్ధమని అన్నారు. 775 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మిడ్మానేరు, ఎల్లంపల్లి తమ హయాంలో పూర్తైందన్నారు. ఈ ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో పూర్తి అయ్యాయని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇకపై పోటీ చేసి సభలో అడుగు పెట్టబోనని సవాల్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతున్నంత టైం అధికార పక్షం అడ్డుతగులుతూనే ఉంది. ఆయన చేసిన ప్రతి కామెంట్కు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో శ్వేత పత్రంపై వాడీ వేడి చర్చ సాగింది. తప్పుడు లెక్కలతో గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు హరీశ్రావు. కృష్ణా నదిపై ప్రాజెక్టులు అప్పగిస్తామన్న గెజిట్ తీసుకొస్తే ఖండించిన దిక్కులేదన్నారు. తాము వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని సిద్ధమైతే ప్రభుత్వం

..మిగతాది 2 లో

# ఎత్తులు.. పై ఎత్తులు
## తెలంగాణ పార్టీల గేమ్



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:**

పార్లమెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. కెసిఆర్ వేస్తున్న ఎత్తులకు కాంగ్రెస్ పార్టీ దీటుగా సమాధానం చెబుతోంది. ఇటీవల కేసీఆర్ నల్ల గొండ సభ నిర్వహిస్తే.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిగడ్డ యాత్ర నిర్వహించారు. కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం తీరును కేసీఆర్ ఎండగడితే.. మేడిగడ్డ ఫిల్లర్ల కుంగుబాటుపై రేవంత్ రెడ్డి కెసిఆర్ తీరును ప్రశ్నించారు. ఈ పరిణామాలు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఇమేజ్ కు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్నాయనే వాదన వినిపిస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై తొలి రోజు నుంచే భారత రాష్ట్ర సమితి ఎదురు దాడి మొదలు పెట్టింది. పక్కలో బల్లెం లాగా ప్రతి విషయంలోనూ ప్రశ్నిస్తోంది. దీనికి బీఆర్ఎస్ అనుబంధ సోషల్ మీడియా విభాగం తోడు కావడంతో కాంగ్రెస్ పార్టీకి గెలిచిన ఆనందం ఏమాత్రం ఉండటం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 64 ఎమ్మెల్యేల బలం మాత్రమే ఉంది. ఇందులో 10 మందిని తమ వైపు తిప్పేసుకుంటే.. రాజకీయం రసవత్తరంగా మారుతుందని భారత రాష్ట్ర సమితి అంచనా వేస్తోంది. అందువల్లే ఈ ప్రభుత్వం ఆరు నెలలకు మించి ఉండదని భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. పలుమార్లు కేసీఆర్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు.కెసిఆర్ పార్టీ పరంగా ఓడిపోయినప్పటికీ.. ఆయన ఇమేజ్ తెలంగాణ రాష్ట్రంలో చెక్కుచెదరలేదు. అందువల్లే ఆయన ప్రతిసారీ "కాంగ్రెస్ పార్టీ ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని" అంటున్నారు. ఈ ఇమేజ్ ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఏ క్షణమైనా.. ఎలాంటి ప్రతిబంధకాలు ఎదురైనా తట్టుకునే శక్తి కాంగ్రెస్ పార్టీకి అవసరం. అలాంటి శక్తి సంపాదించాలంటే.. ఐదేళ్లపాటు ప్రభుత్వం సాఫీగా నడవాలంటే కాంగ్రెస్ పార్టీ బలమైన పునాదులు ఏర్పాటు చేసుకోవాలి. అన్నింటికీ మించి కారు పార్టీకి కర్త, కర్మ, క్రియ అయినటువంటి కెసిఆర్ ను బలహీనపరచాల్సి ఉంటుంది. అందువల్లే కాంగ్రెస్ పార్టీ వరుసగా గత ప్రభుత్వ

..మిగతాది 2 లో



# సొంత కారు లేని సోనియా

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17**

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రాజ్యసభ ఎన్నికల బరిలో నిలిచారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎన్నికలకు ఇటీవల నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర నేతలతో కలిసి జైపూర్ వెళ్లి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి నామినేషన్ పత్రాలతో పాటు తన ఆస్తులు, కేసులకు సంబంధించిన వివరాలతో అఫిడవిట్ సమర్పించారు. ఈ అఫిడవిట్లో సోనియా ఆస్తులకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విదేశాల్లోని ఆమె ఆస్తుల వివరాలు బయటకొచ్చాయి.

..మిగతాది 2 లో



# వెలుగులోకి లాంగ్ డ్రైవ్ కార్ల బాగోతం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:**

అద్దెకు కార్లను అందించే లాంగ్ డ్రైవ్ కార్స్ నిర్వాహకుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. బాధితులను బంధించి చావబాదిన ఘటనలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. చేస్తే తమ దగ్గర ఉద్యోగం చేయాలి.. లేదంటే చావు దెబ్బలు తినాలి.. ఇదే లాంగ్ డ్రైవ్ కార్స్ తీరు. ఉద్యోగం పేరుతో అభం శుభం తెలియని యువతులను మభ్యపెట్టి లోబర్చుకుంటారు. అడ్డు చెబితే వేధింపులు చిత్రహింసలు, యువకుల పరిస్థితి మరీ దారుణం. మాట వినకపోతే చచ్చెట్టు కొడతారు. బాధితులు బయటకు వచ్చి చెప్పటానికి భయంతో వణికిపోతున్నారు అంటే పరిస్థితి వారి అర్థం చేసుకోవచ్చు. లాంగ్ డ్రైవ్ కార్స్ యజమాని కొప్పుల హరిదీప్ రెడ్డి నిర్వాకం చూసి పోలీసు ఉన్నతాధికారులు సైతం షాకవుతున్నారు.లాంగ్ డ్రైవ్ కార్స్.. ఈ పేరు వినగానే ప్రతి ఒక్కరికీ కార్లను అద్దెలకు అందించే సంస్థ అనే విషయం గుర్తొస్తుంది. కానీ వ్యాపారం ముసుగులో లాంగ్ డ్రైవ్ కార్స్ నిర్వాహకుల దారుణాలు, ఉద్యోగులను బంధించి దాడి చేసిన ఘటనతో బయటపడ్డాయి. లాంగ్ డ్రైవ్ కార్స్ హైదరాబాద్ మహానగరం శివారు మేడిపల్లి బ్రాంచ్లో డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్గా పనిచేస్తున్న ఉద్యోగులు కొందరు జీతాలు సరిపోక జాబ్లు వదులుకున్నారు. అలా లాంగ్ డ్రైవ్ కార్స్ నుంచి బయటకు వచ్చిన ఉద్యోగులు తమ సొంతంగా స్టార్టప్ కు ప్లాన్ చేశారు.ఈ విషయం తెలుసుకున్న లాంగ్ డ్రైవ్స్ కార్ ఓనర్ కొప్పుల హరిదీప్ రెడ్డి.. గత ఉద్యోగులంతా కొత్తగా పెడుతున్న స్టార్టప్ కంపెనీపై దాడి చేశాడు. దాదాపు ముప్పై మంది అనుచరులతో కలిసి 8 మంది ఉద్యోగులపై దాడికి తెగబడ్డారు.

..మిగతాది 2 లో

# ఫ్రీ కరెంట్ పథకంపై కీలక ఉత్తర్వులు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17**

రాష్ట్రంలో ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 'గృహజ్యోతి' పథకంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. అమలు ప్రక్రియలో భాగంగా లబ్ధి పొందాలనుకునేవారు తొలుత ఆధార్ ధ్రువీకరణ (అథెంటిఫికేషన్) చేయించుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ ఉత్తర్వులిచ్చింది. రాయితీ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలంటే ఆధార్ సహా గుర్తింపు కార్డులు అవసరమని తెలిపింది. బయోమెట్రిక్ విధానంలో ఆ ధ్రువీకరణ పూర్తి చేస్తేనే పేర్లు నమోదు చేస్తామని ఇంధన శాఖ శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పథకం అమలు కోసం ఎప్పటికప్పుడు జారీ చేసే ఉత్తర్వుల్లోని నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిస్కంలకు సూచించింది. దీని ప్రకారం ఈ పథకం కోసం లబ్ధిదారుల ఎంపికకు పూర్తి స్థాయి మార్గదర్శకాలు తర్వాత వెలువడుతాయని భావిస్తున్నారు. 'గృహజ్యోతి' పథకం కింద లబ్ధిదారుల ఆధార్ ధ్రువీకరణ ప్రక్రియను డిస్కంలు చేపట్టాలని ఇంధనశాఖ ఆదేశాలిచ్చింది. లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలంటే ఇంటి కరెంట్ కనెక్షన్ ఎవరి పేరు మీద ఉందో.. వారి ఆధార్ విద్యుత్ సిబ్బందికి అందజేయాలి. ఎవరికైనా ఆధార్ లేకుంటే వెంటనే దరఖాస్తు చేసుకుని.. ఆ రశీదు చూపాలి. ఆధార్ జారీ అయ్యే వరకూ ఏదైనా ఇతర గుర్తింపు కార్డును విద్యుత్ సిబ్బందికి అందజేయాలి. బ్యాంక్ లేదా పోస్టాఫీస్ పాస్ బుక్ లో ఖాతాదారుడి ఫోటోతో ఉన్న జిరాక్స్, పాన్ కార్డు, పాస్ పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ పథకం గుర్తింపు కార్డు, కిసాన్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్,

..మిగతాది 2 లో



# పెరుగుతున్న రేవంత్ గ్రాఫ్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17 :**

పదేళ్లు రాష్ట్రానికి నేనే సీఎంగా ఉంటా.. తర్వాత మరో పదేళ్లు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది. కేసీఆర్ ఇప్పుడే కూలుస్త అంటున్నడు.. రా.. చూసుకుందాం' అని టీవల సీఎం రేవంత్రెడ్డి గట్టిగా చెప్పారు. దీంతో ఇప్పుడు ఈ విషయం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. ఏధైర్యంతో ఈ మాట అని ఉంటారని కొందరు విశ్లేషిస్తుండగా, ఇలా చెప్పడం ద్వారా ప్రతిపక్షానికి ఎంత స్ట్రాంగ్ వార్నింగ్

..మిగతాది 2 లో



# కులగణన ఎలా చేస్తారు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 17:**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ కుల గణన బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కాగా, బీసీ జనగణన కోసం ప్రభుత్వం బిల్లు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎప్పుడు కుల జన గణన చేస్తారు.. ప్రాసెస్ ఎలా ఉంటుందో చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. కానీ కంటి తుడుపు చర్య లాగా తీర్మానం చేసి వదిలి వేసింది ఈ ప్రభుత్వం అన్నారు. దీనిని భారత జాగృతి తీవ్రంగా ఖండిస్తుంది.. తీర్మానంలోనే క్లారిటీ లేదు, బీసీ సబ్ ప్లాన్ కు చట్ట బద్ధత చేయాలి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారుఅయితే, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మేము కూడా రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్నాం.. మీకు ఇన్ని రోజులు బీసీలు ఎందుకు గుర్తు లేరు.. గతంలో మీరు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదు అని ఆమె ప్రశ్నించారు. స్వయం పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని చాటి, అరవై ఏళ్ల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి ముద్దు బిడ్డ కేసీఆర్ గారికి ట్విట్టర్ ( ఎక్స్ ) వేదికగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పుకొచ్చింది. ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడన్నారు. కారణ జన్ముడైన కేసీఆర్ చిరస్మరణీయుడిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

jayabheridaily.com

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎత్తులు.. పై ఎత్తులు..

తప్పిదాలను ఏ కరువు పెడుతోంది. వీటివల్ల కెసిఆర్ ఇమేజ్ ను ప్రజల్లో చులకన చేస్తున్నది. కెసిఆర్ ఇమేజ్ పై ఆధారపడిన భారత రాష్ట్ర సమితి పరపతిని ప్రజల్లో తగ్గిస్తోంది. పార్లమెంటు ఎన్నికలకు ముందు దీనిని మరింత తగ్గిస్తే ప్రభుత్వానికి వచ్చిన డోకా ఏమీ ఉండదని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు..వివిధ నివేదికల ప్రకారం.. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి ఉంటే కెసిఆర్ ప్రభుత్వం ఓడిపోయేది కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి కేసీఆర్ ను టార్గెట్ చేసే కంటే.. ఆయన పాలనలో తీసుకొన్న నిర్ణయాలు, చేపట్టిన పనులలో అసలు విషయాలను బయట పెడుతున్నారు. అవినీతి జరిగిందని, అక్రమాలకు పాల్పడ్డారని ప్రచారం చేస్తున్నారు. ఇది గనుక విజయవంతం అయితే పార్లమెంట్ ఎన్నికల్లో తమకు భారత రాష్ట్ర సమితి నుంచి పెద్దగా ఇబ్బంది ఉండదని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుంచి పది పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటామనే ధీమా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కనిపిస్తోంది. ఎలాగూ భారత రాష్ట్ర సమితిని సైడ్ తప్పిస్తే.. బిజెపితోనే కాంగ్రెస్ పార్టీ పోటీ పడాల్సి ఉంటుంది. అప్పుడు తెలంగాణలో సరికొత్త రాజకీయ సమీకరణ తెరపైకి వస్తుంది. బిజెపికి నాలుగు లేదా ఐదు స్థానాలు వస్తాయనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చూపించి.. అధిష్టానం ఎదుట మంచి మార్కులు కొట్టేయాలని భావిస్తోంది.

## అసెంబ్లీలో సవాళ్లు.. ప్రతి సవాళ్లు...

స్పందించచదన్నారు. ఎన్నికల ప్రచారంలో గోబెల్స్ప్రచారం చేసినట్లే.. సభలోనూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఆయకట్టు విషయంలో రెండు చోట్ల రెండు రకాలుగా చెప్పారన్నారు హరీష్. రూ.775 కోట్లు ఖర్చు పెట్టి ఎల్లంపల్లి, మిడ్ మానేరు పూర్తి చేశామని... సభను ఉత్తమ్ తప్పుదోవ పట్టించే యత్నం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేసిన మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి శ్వేతపత్రంపై అసెంబ్లీలో వాడివేడి చర్చ కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు.. కాళేశ్వరం నిట్ట నిలువునా చిలిపోయింది అని పేర్కొన్నారు. మేడిగడ్డ కాదు అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులు కూడా పోతది అని NDSA చెప్పింది అని తెలిపారు. జ్యోతిష్యం కాదు, నిపుణులు చెప్పిన మాట అని మల్లు భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ఇక, మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్న కాంట్రాక్టర్లతో పని ఎందుకు చేయించలేదు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాజీవ్ సాగర్, దేవాదుల, SRSP పూర్తి చేస్తే 32 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చేది వదిలేసి.. లక్ష 72 వేలా కోట్లకు పెంచి కాళేశ్వరం కట్టారు అని ఆయన పేర్కొన్నారు. ఆయకట్టు సున్నా.. కాళేశ్వరం నేనే కడతా అన్నాడు కేసీఆర్.. ఇల్లు కట్టుకుంటే ఇంజనీరింగ్ అధికారిని పెట్టుకుంటాం. కాళేశ్వరం ఏం చేశారు.. మీరేం చదివారు అని ప్రశ్నించారు. మీరు కట్టిన కాళేశ్వరం నిట్ట నిలువునా చీలింది.. గత గవర్నర్ కాళేశ్వర్ రావు అని నీకు పెరు పెట్టారు హరీశ్ రావు.. కూలిన దానికి తప్పు ఒప్పుకోండి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మహారాష్ట్ర సీఎం లేఖ రాయడానికి మా ఆలోచన మీదనే కదా అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. తుమ్మిడి హట్టి దగ్గర మేము ప్రాజెక్టు కట్టాలనుకున్నాం కాబట్టే.. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పింది.. 152 మీటర్ల ఎత్తులో ఉన్న చోట కట్టడానికి ఒప్పుకున్నారు మహారాష్ట్ర అని సంబరాలు చేసుకున్నది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. చివరికి 100 కిలోమీటర్ల కిందికి వచ్చి కాళేశ్వరం కట్టారు.. మీరు అనుమతుల తెచ్చారా.. పైపులు తేవచ్చు, మోటార్లు పెట్టొచ్చు అని మీ ఆశ.. పోలవరంలో 2 లక్షల ఎకరాల భూములు ముంపుకు పోతుంటే.. మీరు వదిలేశారు.. మోటార్లు ఎక్కడి నుండో తెచ్చారూ, తెచ్చిన మోటార్లు ఎంతకు తెచ్చారు, రాష్ట్రాన్నీ అప్పుల పాలు చేసి.. ఇప్పుడు తగుదునమ్మ అని మాట్లాడుతున్నాడు హరీష్ రావు.. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన విషయాలు నిజం అని ఒప్పుకోండి అని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## లాంగ్ డ్రైవ్ కార్ల బాగోతం

చేతికి దొరికిన వస్తువులతో చావబాదాడు. మేడిపల్లిలోని పలు ప్రాంతాలు తిప్పుతూ రాత్రి రెండు మూడు గంటల వరకు అమ్మాయిలను, అబ్బాయిలను బంధించి కొట్టారు. కాగా, ఇప్పటికీ తేజ అనే యువకుడి ఆచూకీ లభించకపోవడంతో వారి చెర నుండి బయటపడి బాధితులు పోలీసులను ఆశ్రయించారు.దాడిలో తీవ్ర గాయలపాలయిన వారిని చూసి వైద్యులే షాక్ అయ్యారు. ఈ ఘటన అనంతరం దాడి నుంచి బయటపడిన యువతీ యువకులు తమపై జరిగిన పైశాచికత్వంపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేశారు. కాగా ప్రస్తుతం లాంగ్ డ్రైవ్ కార్స్ ఓనర్ హరిదీప్ రెడ్డి తో పాటు దాడికి తెగబడిన నిందితులు పరారీలో ఉన్నట్టు తెలుస్తోంది. దాడికి గురైన వారిలో తేజ అనే యువకుడి ఆచూకి లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు భయాందోళనలో ఉన్నారు.ఇక లాంగ్ డ్రైవ్ కార్స్ నిర్వాహకుల దాడులతో వారి చీకటి బాగోతాలను బయట పెట్టారు బాధిత యువతులు. అమ్మాయి బాగుంటే విద్యార్హతతో పని లేకుండా ఉద్యోగమిచ్చి ఆ తరువాత లోబరుచుకునే ప్రయత్నం చేస్తారని, అడ్డు చెబితే లైంగిక వేధింపులకు గురిచేస్తారని వాపోయారు. ఆ కంపెనీలో సాయి తరుణ్, ఒబెదు, నితిన్, యోగి, రిషిత, మధుమితలు గత కొన్ని నెలలుగా పని చేస్తున్నారు. కాగా వీరికి నెలకు రూ. 15 వేల జీతం ఇచ్చేవారు. అయితే విధులకు గంట ఆలస్యమైనా....జీతంలో రూ.500 కోత విధిస్తూ ఉండడంతో వారిలో ఒక యువతి పని మానేసింది. ఇటీవల కంపెనీ వద్దకు వచ్చిన ఆమె తన స్నేహితులతో మాట్లాడింది. మాట్లాడిన మరుసటి రోజు నుంచి వారు కూడా ఆ కంపెనీలో పని మానేశారు.దీంతో యజమాని కొప్పుల హరుదీప్ రెడ్డి సిబ్బందిని మంగళవారం ఆఫీసుకు పిలిపించాడు. అనంతరం ఎందుకు ఉద్యోగం మానేశారు అంటూ వారితో వాగ్వాదానికి దిగిన హరిదీప్ రెడ్డి ఇతర సిబ్బందితో కలిసి వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. అందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. గంటల తరబడి కంపెనీ ఆఫీసులో వారిని చిత్రహింసలకు గురి చేసి ఇద్దరి మహిళలను మంగళవారం మధ్యాహ్నం వదిలి వేయగా.. మిగతా వారిని మంగళవారం రాత్రికి వదిలేశారు. దీంతో బాధితులు తమ బంధువులు, స్నేహితులకు సమాచారం అందించి వారి సాయంతో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు కేసు నమోదు చేయట్లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల్లో ఒక గిరిజన మహిళ కూడా ఉండగా....ఆమెను కులం పేరుతో కొప్పుల హరిదీప్ రెడ్డి దూషించదాని తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో వారికి కుల సంఘాలు మద్దతు తెలిపాయి. మంగళవారం నిందుతుడు హరిదేప్ రెడ్డిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, కుల సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి డిమాండ్ చేశారు. మరోవైపు గిరిజన మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి తెలిపారు. కాగా కొప్పుల హరిదీప్ రెడ్డి భువనగిరి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు. అతడు ప్రస్తుతం ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నాడు.జాబ్ లో జాయిన్ అయిన కొన్నాళ్ళకే లాంగ్ డ్రైవ్ కార్ ఓనర్ కొప్పుల హరిదీప్ రెడ్డితో పాటు అతని అనుచరులు అమ్మాయిలతో లాంగ్ టూర్లు ప్లాన్ చేసి మద్యం తాగేలా బలవంతం చేస్తారని, ఆ తరువాత వారిని వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. భయంకర వాస్తవాలు బయట పెట్టారు బాధితులు.కొప్పుల హరిదీప్ రెడ్డి తో పాటు దాడికి తెగబడిన అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని బాధితులు కోరుతున్నారు. లేకపోతే తమ ప్రాణాలకు రక్షణ ఉండదు అంటున్నారు బాదితులు. అంతేకాదు సమగ్ర దర్యాప్తు జరిపితే లాంగ్ డ్రైవ్ యాజమాన్యం అరాచకాలు వెలుగులోకి వస్తాయంటున్నారు.

# వ్యవస్థీకృత విధ్వంసం

## ప్రజా పాలన కొనసాగేదెలా...!?

**తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రజలకు 6 గ్యారంటీల హామీ ఒక్కొక్కటిగా ప్రజలకు అందించేలాగా కసరత్తు కూడా మొదలుపెట్టింది. అయితే ఆరు హామీల గ్యారెంటీ పథకం అమలు జరిగేనా? వాటిలో ఉన్న సవాళ్లు? ప్రతి సవాళ్లు? లోటుపాట్లు? వ్యవస్థీకృత విధ్వంసం ? పర్యవసానం ఏంటి? అనే విషయంపై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ....**




**జయభేరి, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగానే ఆరు హామీల గ్యారెంటీ పథకాలని అమలు చేసేందుకు తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రజాపాలనకు తెరతీసింది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇది నేపథ్యంలో ప్రజా పాలనలో వచ్చిన మొత్తం దరఖాస్తులు కోటి 20 లక్షలు .ప్రభుత్వం చెబుతున్న లెక్కల పట్టి ఒకసారి ఆలోచిస్తే కోటి 20 లక్షల దరఖాస్తులకు నాలుగున్నర కోట్ల సమస్యలు ప్రజలు ప్రజా పాలన పత్రంలో టిక్ మార్క్ పెట్టి అప్లై చేశారనే విషయం తేటతెల్లమైంది. ప్రజా పాలనలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణాన్ని అధికారంలోకి వచ్చిన రెండవ రోజు నుంచి మొదలు పెట్టింది. ఇక గృహ అవసరాల కోసం విద్యుత్తు 200 యూనిట్లు వాడుకున్న వారికి ఉచిత విద్యుత్ అందించే లాగున పథకాలు సిద్ధం చేసి త్వరలోనే అమలు చేస్తామని శాసనసభలు చెప్పడం అలాగే గ్యాస్ సిలిండర్ గృహ అవసరాలకు సంబంధించి 500 రూపాయలకు సబ్సిడీ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నాలుగు పథకాలు అమలు చేస్తున్న మిగతా పథకాలను ఎలా చేయాలనే విషయంపై దర్శన పరిచిన పడుతూ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో కుల గణనపై ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రాజెక్టులపై శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేసింది.
ఇక ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అనుకున్న ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన కోటి 20 లక్షల దరఖాస్తులను స్కూటీ దాదాపు ఆ ప్రక్రియ పూర్తి కావస్తుంది. ప్రజా పాలనలో సొంత ఇంటి కోసం దాదాపు 81 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆసరా పింఛన్కు 90 లక్షల మంది దరఖాస్తు పెట్టుకున్నారు. ఇలా ప్రజా పాలనలో ఎక్కువమంది తెల్ల రేషన్ కార్డు కోసం పింఛన్ కోసం గ్యాస్ కోసం మహిళలకు ఇచ్చే 2500 కోసం దాదాపు నాలుగున్నర కోట్ల మంది అర్జీ పెట్టుకున్నట్టుగా తెలుస్తోంది.
ప్రధానంగా ప్రతి గ్యారెంటీ పథకానికి తెల్ల రేషన్ కార్డును ముడి పెట్టడం ఇప్పుడు సమస్యగా మారుతుంది. మేడ్చల్ జిల్లాలో తెల్ల రేషన్ కార్డు కోసం రెండు లక్షల 27 వేల మంది రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఇంతమంది తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం గత ప్రభుత్వం చేసిన వ్యవస్థీకృత అపరాధ మే.. ఇప్పటికే రేషన్ కార్డు అర్జీ చేసుకున్న వారికి 500 సబ్సిడీ గ్యాస్ ఎలా అందివ్వాలని విషయంపై ఎంక్వయిరీలు జరుగుతూనే ఉన్నాయి. ఇక ఆసరా పింఛన్ కోసం ప్రజా పాలనలో ఒక కోటి మంది దరఖాస్తు పెట్టుకున్నారు. అంటే గత ప్రభుత్వంలో ఆసరా పింఛన్లు కొంతమందికి తీసేసిన రేషన్ కార్డులు కూడా కొంతమందికి తీసేసి పదేళ్లపాటు ఒక్క రేషన్ కార్డులు కూడా అందివ్వలేదు గత కెసిఆర్ ప్రభుత్వం. అందుకనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కోటి ఆశలు పెట్టుకున్నా ప్రజలు ఒక ఇంట్లో పింఛన్ వస్తున్న మరొకరు కూడా కావాలంటూ మళ్ళీ దరఖాస్తు చేసుకున్నారు. ఎందుకంటే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ ఇస్తా అన్నది కదా అనుకొని చాలామంది ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిన వాళ్లు కూడా మళ్లీ ఒక ఇంట్లో ఇద్దరు ముగ్గురు దరఖాస్తు చేసుకోవడం సమస్యగా మారుతుంది. ఇదే కాకుండా ఈ పదేళ్లలో అనేక కుటుంబాలు విడిపోయి వేరొక కుటుంబాలుగా ఏర్పడం దాని ద్వారా వారికి తెల రేషన్ కార్డులు గ్యాస్ కనెక్షన్లు పెరిగిపోవడం సర్వసాధారణమైపోయింది. ఈ దశలో గత 15లలో ప్రజలకు రేషన్ కార్డు అందివని ప్రభుత్వం పూర్తిగా రెవెన్యూ వ్యవస్థను నీరుగార్చింది. దీని ద్వారా ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఏవైనా సరే కింది స్థాయి వరకు అందాలి అంటే ఆయా మండలాల్లో గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. వీఆర్వో వీఆర్ఏ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎమ్మార్వో ఇలా స్థాయిని బట్టి అధికారులు ఎవరి పని వారు చేస్తే సంక్షేమ ఫలాలు అర్హతను బట్టి వారికి అందించే వీలు వెలుసుబాటు కలుగుతోంది. కానీ కెసిఆర్ ప్రభుత్వంలో పూర్తిగా రెవిన్యూ వ్యవస్థీకృత విధ్వంసం అయిందని చెప్పక తప్పదు.
ఇక కుటుంబ అవసరాల కోసం గ్యాస్ కనెక్షన్లు 500 కు సబ్సిడీ ఇస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ ఎంక్వయిరీ పూర్తిస్థాయిలో ఇంకా కొనసాగడం లేదు. గృహ లక్ష్మి పథకాలు కూడా ఇంకా ఎంక్వయిరీ జరుగుతూనే ఉంది. రైతు భరోసా ఇలాంటి సంక్షేమ పథకాలు ఎలా అంది ఇవ్వాలని విషయంపై తర్జన బర్జనలు జరుగుతూనే ఉన్నాయి.. ఎందుకంటే ప్రతి సంక్షేమ పథకానికి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం చేయడం ద్వారా ఇవి చాలా తలనొప్పులుగా మారుతున్న సంగతి మనందరికీ తెలిసిందే. గత ప్రభుత్వంలో 91 లక్షల మందికి రేషన్ కార్డు 35 వేల మందికి పనికి ఆహార పథకం కార్డు లభించినట్టుగా లెక్కలు చెబుతున్న గత ప్రభుత్వంలో 19 తెల్లరేషన్ కార్డులను తీసేయడం ఇప్పుడు సమస్యగా మారుతుంది. 2016లో ఈ రేషన్ కార్డులను తీసేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. అదే 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులకు పెంచుతూ రేషన్ కార్డును ప్రామాణికంగా చేసుకొని సంక్షేమ పథకాలను అందించింది. కానీ 2014 నుంచి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా రేషన్ కార్డులను తీసివేయడమే కాకుండా నూతనంగా ఎవరికి రేషన్ కార్డులను అందివ్వలేదు అలాగే రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విధ్వంసం చేసింది.
ఇక ఆసరా పథకానికి పెన్షన్కు అందివ్వడానికి 65 సంవత్సరాలకు వయస్సు పరిమితిని పెంచుతూ దానికి రేషన్ కార్డును ప్రామాణికంగా చేయడం ఇప్పుడు సమస్యాత్మకంగా మారుతుంది. పెన్షన్ ఇవ్వడానికి ఒక్కొక్క కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవడానికి రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా పనిచేసినప్పుడే ఆ కుటుంబాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందుతాయి. రెవెన్యూ శాఖ ఆదాయాల్ని ధ్రువీకరించకుండా ఇది సాధ్యం కాదు. ఇప్పటివరకు రెవెన్యూ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల పది లక్షల వరకు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పెండింగ్లో ఉంది. ఇక ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తి మీద స్వాము లాంటిదే ఈ పథకాల అమలు చేయడం అంటే.. నిజానికి మన బడ్జెట్ ఆరు గ్యారెంటీలు అమలు చేసుకోవాలంటే 60 వేల కోట్లు అవసరం అవుతుంది. కానీ రేవంత్ రెడ్డి సీఎం ప్రవేశపెట్టిన బడ్జెట్ 53000 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మిగతా సొమ్మును ఎలా రాబట్టుకుంటారు ఏ విధంగా 6 గ్యారంటీ హామీ పథకాలను ప్రజలకు అందిస్తారు అనేది రానున్న రోజులు ప్రభుత్వం ప్రజలు కలిసి ఆదాయ మార్గాలను అన్వేషించాలి.
నిజానికి రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా పని చేసినప్పుడే గ్రామంలో అర్హులు అనర్హులుగా గుర్తిస్తూ తెల్ల రేషన్ కార్డు ఇవ్వడానికి ఆసరా పెన్షన్ ఇవ్వడానికి ప్రతి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వడానికి అవకాశం ఉంటుంది. కానీ గత పది ఏళ్లలో పూర్తిగా రెవిన్యూ వ్యవస్థ అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. అలాగే ప్రతి గ్రామీణ పల్లె పట్టణ నగర జీవన విధానాల్లో జీవన ప్రమాణాలు ఆర్థిక భారంతో ముడి పడిపోతున్న ఈ నవీన నాగరికత సమాజంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి అందరికీ అందాలి అని అనుకుంటే ప్రతి మండలంలో రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా పనిచేయాలి. అలాగే అర్హులు అనర్హులు ఎవరో మనకి మనమే ఆలోచించుకొని మనకంటే పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజల సహాయ సహకారాలు ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలి. అలా నిజాయితీ నిబద్ధతతో ప్రభుత్వం ప్రజలు పనిచేస్తే ఖచ్చితంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అట్టడుగు స్థాయిన ఉండే పేదరికంతో బాధపడుతున్న ప్రజలందరికీ అంది వారు వారి కుటుంబాలు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి... మొత్తానికి ఆరు హామీల పథకాన్ని అమలు చేయాలి అంటే నిధులు సమకూర్చుకొని వ్యవస్థీకృత విధ్వంసాన్ని అధిగమించి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ముందడుగు వేస్తూ రెండు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ మరో రెండు పథకాలకు శ్రీకారం చుడుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు విజ్ఞత కలిగిన విజ్ఞానవంతులు ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తేనే బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు ప్రభుత్వం కల్పించే అవకాశాలు అంది ప్రజల ప్రభుత్వ ఆకాంక్షలు నెరవేరుతాయి...



...కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## ఫ్రీ కరెంట్ పథకంపై

రేషన్ కార్డు, ఎవరైనా గెజిటెడ్ అధికారి లేదా తహసీల్దార్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం.. వీటిలో ఏదో ఒకటి విద్యుత్ సిబ్బందికి ఇచ్చి పేరు నమోదు చేసుకోవచ్చు. ఈ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని డిస్కంలకు ఇంధన శాఖ నిర్దేశించింది. ఆధార్ ధ్రువీకరణ పొందాలంటే బయోమెట్రిక్ పరికరాలతో వేలిముద్ర లేదా కనురెప్పలను స్కాన్ చేయాలి. ఇందు కోసం తగిన ఏర్పాట్లను డిస్కంలే చేయాలని ఇంధన శాఖ సూచించింది. ఒకవేళ, పరికరాలు పనిచేయకపోతే ఆధార్ నెంబర్ ను నమోదు చేయగానే దాని యజమాని సెల్ ఫోన్ కు వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఇది కూడా సాధ్యం కాకుంటే ఆధార్ కార్డుపై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవాలి. ఇలా ఏ ప్రయత్నాన్ని వదలకుండా ఎలా వీలైతే అలా.. లబ్ధిదారులకు ఆధార్ ధ్రువీకరణ పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. కాగా, ఉచిత విద్యుత్ పథకం పొందాలంటే రేషన్ కార్డును తప్పనిసరి చేస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇక... నిబంధనల ప్రకారం ఉచిత విద్యుత్ పథకానికి అర్హులైన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడానికి డిస్కంలు ఒక సాఫ్ట్వేర్ను రూపొందించాయి.

## పెరుగుతున్న.. గ్రాఫ్

ఇచ్చారన్న చర్చ కూడా జరుగుతోంది.వాస్తవానికి టీపీసీసీ అధ్యక్షుడు అయిన నాటి నుంచి తెలంగాణలో రేవంత్ గ్రాఫ్ పెరుగుతోంది. పీసీసీ పగ్గాలు చేపట్టిన మొదట్లో అసలైన కాంగ్రెస్ వాదులం అంటూ కోమటిరెడ్డి బ్రదర్స్, హనుమంతరావు, ఉత్తమ్కుమార్రెడ్డి లాంటి వాళ్లు విభేదించినా తర్వాత అధిష్టానం జోక్యంతో సర్దుకుపోయారు. దీంతో క్రమంగా రేవంత్ పార్టీపై పట్టు సాధించారు. తర్వాత సమష్టిగా ఎన్నికలకు వెళ్లి పార్టీని అధికారంలోకి తెచ్చారు. దీంతో రేవంత్ గ్రాఫ్ మరింత పెరిగింది.రేవంత్ సీఎం కావడానికి కూడా ఆయనకు పెరిగిన ఇమేజే కారణం. భట్టి విక్రమార్క పోటీ పడినా అధిష్టానం రేవంత్వైపే మొగ్గు చూపింది. పార్టీని ఐక్యంగా నడపడంతోపాటు అధికారంలోకి తీసుకురావడంతో రేవంత్ పాత్రను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం సీఎంగా ప్రకటించింది. భట్టిని ఉప ముఖ్యమంత్రిగా ప్రకటించి అసంతృప్తి లేకుండా చేసింది ఇక రేవంత్ సర్కార్ గతంలో కాంగ్రెస్లా కాకుండా ఐక్యంగా, సమష్టిగా పాలన సాగిస్తోంది. ఏది చేసినా మంత్రివర్గ సహచరులతో చర్చించే సీఎం నిర్ణయాలు తీసుకుంటున్నారు. నా నిర్ణయం అనకుండా మా ప్రభుత్వం, మా నిర్ణయం అని రేవంత్ పదేపదే చెబుతున్నారు. దీంతో రేవంత్పు వ్యతిరేకించే వారు లేకుండా పోయారు. ఇప్పుడు ఇదే పదేళ్లు తానే సీఎం అనే ధైర్యం ఇచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో సీఎం పదవి ఆశించేవారు చాలా మంది ఉన్నారు. అయితే రేవంత్ ఎక్కడా వారికి అవకాశం ఇవ్వడం లేదు. కలిసి పనిచేస్తూ.. కలుపుకుపోతున్నారు.

## కారు లేని సోనియా

సోనియా ఆస్తుల విలువ మొత్తం రూ. 12 కోట్లుగా ఉన్నట్లు అఫిడవిట్లో ఉంది. అలాగే ఇటలీలో తనకు ఉన్న ఇంటి వివరాలను సోనియా ఎన్నికల అఫిడవిట్లో పొందుపర్చారు. తనకు వారసత్వంగా ఇల్లు వచ్చిందని, ఈ ఇంటి విలువ ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.27 లక్షలుగా ఉందని తెలిపారు. 2014లో ఇంటి విలువ రూ.19.9 లక్షలుగా ఉందని అఫిడవిట్లో పేర్కొనగా.. ఇప్పుడు మరింత పెరిగింది. అలాగే అఫిడవిట్లోని వివరాల ప్రకారం.. సోనియా గాంధీ వద్ద రూ.కోటి విలువైన ఆభరణాలు ఉండగా.. బ్యాంకు డిపాజిట్లు, బాండ్లు, పెట్టుబడులు, రాయల్టీ ద్వారా వచ్చే ఆస్తుల విలువ రూ.6.38 కోట్లుగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వీటి ద్వారా వచ్చే వడ్డీ, ఎంపీగా వచ్చే జీతమే తన ఆదాయ వనరని అఫిడవిట్లో సోనియా పేర్కొన్నారు.2014 అఫిడవిట్ ప్రకారం సోనియా సంపద మొత్తం రూ.9.28 కోట్లుగా ఉండగా.. 2019లో రూ.11.82 కోట్లకు పెరిగింది. ఇప్పుడు 12 కోట్ల 53 లక్షల 76 వేల 822 రూపాయలుగా అఫిడవిట్లో పేర్కొన్నారు. ఇక తనకు సొంత కారు లేదని తెలిపారు. ఢిల్లీలోని దేరా మండి గ్రామంలో వ్యవసాయం భూమి ఉందని, ప్రస్తుతం తన వద్ద రూ.90 వేల నగదు ఉన్నట్లు పొందుపర్చారు. 88 కేజీల వెండి, 1,267 గ్రాముల బంగారం ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇక తనపై ఉన్న కేసుల వివరాలను కూడా సోనియా తెలిపారు. ఏ క్రిమినల్ కేసులోనూ తాను దోషిగా లేనని స్పష్టం చేసిన ఆమె.. తనకు ఎలంటి సోషల్ మీడియా అకౌంట్ లేదని స్పష్టం చేశారు. ఇక విద్యార్హతలకు సంబంధించి 1964లో సియానాలోని ఇన్టిటుటో శాంటా థెరిసాలో ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషల్లో మూడు సంవత్సరాల కోర్సు, 1965లో కేంబ్రిడ్జ్లోని లెనాక్స్ కుక్ స్కూల్లో ఇంగ్లీష్లో సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసినట్లు సోనియా అఫిడవిట్లో పొందుపర్చారు.దేశవ్యాప్తంగా ఖాళీ అయిన 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ స్థానాలకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరిలో షెడ్యూల్ విడుదల చేయగా.. ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. నామినేషన్ల ప్రక్రియ ముగియగా.. ఈ నెల 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు కౌంటింగ్ జరగనుంది. లోక్సభ ఎన్నికలు మరో రెండు నెలల్లో జరగనున్న విషయం తెలిసిందే. అంతకంటే ముందు జరుగుతున్న ఈ రాజ్యసభ ఎన్నికలతో రాజకీయ వేడి పెరిగింది. సోనియా రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఆసక్తికరంగా మారింది.

# ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ BRS పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో BRS పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వర్యులు,BRS పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్...తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టారు,వారు గొప్ప పరిపాలన దక్షకుడని....ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది,ఇప్పటికే తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుంది హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతున్నారని, ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేది కాదు అని తొందర్లోనే మళ్ళీ మన కేసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆనంతరం అనారోగ్య కారణంగా కుడి కాలు కోల్పోయిన మాట్ల క్రాంతి కుమార్, భార్య రేణుక పిల్లలు మౌనిక,మానస లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనోధైర్యం కల్పించడంతో పాటు కుటుంబం ఆర్థికంగా నిలదక్కుకునే విధంగా చిరు వ్యాపారం ప్రారంభించుకోవడానికి అవసరమైన నగదు రూ ₹20,000/ ఆర్థిక సహాయం అందజేసారు. ప్రభుత్వం తరపున సహకారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పాటు అవసరమైన అన్ని సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఎస్సి సెల్ మండల అధ్యక్షునిగా తాడెం కుమార్ నియామకం

**జయభేరి, ఫిబ్రవరి 17 :**

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని శామిర్ పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుదర్శన్ అన్నారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన తాడెం కుమార్ ను బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తూ మండల అధ్యక్షుడు సుదర్శన్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పార్టీకి తాను చేసిన సేవను గుర్తించి అధిష్ఠానం తనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ మండల కార్యవర్గం, గ్రామ కమిటీలను కలుపుకుని పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పలయ్య, వెంకటేశ్, ఉమర్, శేఖర్, దేవిడ్, సత్యనారాయణ, రవి, పవన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో మెలకులపై రైతులకు అవగాహన

▸ నూతన పద్ధతులపై రైతులు దృష్టి సారించాలి - ఏఓ రమేష్

**జయభేరి, ఫిబ్రవరి 17 :**



మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం అలియాబాద్ లోని రైతు వేదికలో కూరగాయల పంటల సాగు మరియు కొత్త ఉత్పత్తులపై మజీద్ పూర్ లోని UPL కంపెనీ వారు రైతులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ఏఓ రమేష్, సౌత్ ఇండియన్ మార్కెటింగ్ మేనేజర్ సంగమేష్ లు హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు వంటి వాటిపై రైతులకు సలహాలు సూచనలు అందచేశారు.శిలింధ్ర సంహారిణి మరియు కలుపు మొక్కల సంహారకలపై కూడా రైతులకు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ బిజినెస్ హెడ్ బ్రహ్మారెడ్డి జోనల్ మార్కెటింగ్ మేనేజర్ మణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహనికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

▸ కులగణన చేపట్టాలని అసెంబ్లీ లో తీర్మానం చేయడంపై హర్షం : వైస్ ఏంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, ఫిబ్రవరి 17 :**



కులగణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదింప చేసిన నేపథ్యంలో మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానించి ఆమోదింప చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు యాదవ్ , నావిన్ చారి , లత రెడ్డి, కోరైపల్లి మహేష్, తాండురి నర్సింహులు, తుము వేణుగోపాలరావు ,తిరుపతి రెడ్డి , భుపాల్ రెడ్డి ,మల్లేష్ యదవ్ ,ప్రభకర్ రెడ్డి ,శెకర్ రెడ్డి ,శ్రీకాంత్ గౌడ్ ,మల్లేష్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

▸ కౌన్సిలర్ కౌడే మహేష్



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ కౌడే మహేష్ అన్నారు. శనివారం వార్డులో సుమారు 34లక్షల రుపాయలతో మహావీర్ చౌరస్తా నుండి స్వచ్ఛ్ మార్ట్ వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఓపెన్ మురికి కాలువ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని మాజీ మంత్రి వర్యులు,మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డిల సహకారంతో 23వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకుపోతునట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్,కాంట్రాక్టుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ లావణ్య మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోరాట యోధుడు కేసీఆర్

▸ గుండ్లపోచంపల్లిలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని గుండ్లపోచంపల్లి 13వ వార్డు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ అన్నారు. శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మహంకాళి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ మల్లికార్జున్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించి పదేండ్లలోరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపిన నేత కేసీఆర్ అన్నారు. తెలంగాణను తాగు, సాగునీటి రంగాలతో పాటు విద్య, వైద్యం తదితర రంగాల్లో దేశంలోనే నెంబర్వన్గా తీర్చిదిడాని, తన పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. నాణ్యమైన విద్యుత్, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలతోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్, కల్యాణలక్ష్మితో పేదల పక్షాన నికిచిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీని శక్తివంతంగా తయారు చేసి తెలంగాణను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, దొడ్ల రమేష్, ఆంజనేయులు, మహేష్, సుంకు రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

▸ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



బాలాజీ నగర్ జాతర సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం నగారా మోగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాన్సిలాల్, మాజి సర్పంచ్ పార్వతివెంకన్న, రంగా రెడ్డి, బోడ్డుపల్లి మహేందర్, మాజీ ఎంపీటీసీ రవి, సిరసనవడా శ్రీనివాస్, ఎర్ర యాదగిరి, బోలిగోర్ల కొండలు, గొర్ల శ్రీనివాస్, రమావత్ తులీసిరాం, బొడ్డుపల్లీ కృష్ణ, దయాకర్ రెడ్డి, విష్ణువరన్ రెడ్డి, కొండల్ రెడ్డి, నరేందర్, హరి యాదవ్, రవి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




▸ అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

▸ భారతీయ కళలపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి- పాఠశాల ప్రిన్సిపల్ మాలతి

**జయభేరి, ఫిబ్రవరి 17 :**




మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాలతి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా నికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ మాధవరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే జీవితంలో ఎదుగుతారని సూచించారు. అంతే కాక రోజు రోజుకు భారతీయ సంస్కృతి కనుమరుగు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన నేటి తరం విద్యార్థులపై ఎంతయినా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఫణి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**జయభేరి, నల్గొండ :**

దేవరకొండ పట్టణంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొన్నారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు TVN రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్, ముడవత్ జయప్రకాష్, నారాయణ, మహ్మద్ రైస్, గోపాలదాసు చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, గాజుల రాజేష్, తౌఫిక్ ఖాద్రి, ఇలియస్, మాధవరం జనార్దన్ రావు, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, ఇలియస్ పటేల్, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసి రాం, రాఘవ చారి, సరికొండ జనార్దన్ రాజు, జనీబాబా, పొట్ట మురళి, బురన్, ఎర్ర రాజు, లెండల లక్ష్మీకాంత్, తరి గోవర్ధన్, అంకురి వెంకటయ్య, ముత్యాలు, సత్తార్, మైబెల్లీ, ముదిగొండ హరిదాస్, చంద్రమౌళి, గుడేటి సత్యం, జానీ, సతీష్, ఫయాజ్, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.







## దేవరకొండ విశ్వబ్రాహ్మణఆలయ నూతన కమిటీ

- ఏకగ్రీవంగా అధ్యక్షుడు చొల్లేటి భాస్కర చారి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని శ్రీ మృథ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో పెరికేటి రామాచారీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా చొల్లేటి భాస్కర చారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చోల్లేటి భాస్కర చారి మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తూ త్వరలోనే కార్యవర్గం ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ ఆలయ కమిటీ సభ్యులకు, విశ్వబ్రాహ్మణ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని వేళల దేవాలయ అభివృద్ధికి తొడ్పాడుతనని తెలిపారు. గతంలో వీరు చేసిన సేవ వర్ణాతీతం అని విశ్వ బ్రాహ్మణ సభ్యులు కొనియాడారారు. ఈ కార్యక్రమంలో రాఘవాచారి, కృష్ణమాచారి, వితలాచారి, భీష్మాచారి, శ్రీనివాస చారి,వెంకటాచారి, భీష్మాచారి, అశోక్ చారి, మధుసూదనా చారి, జగదీశ్వర చారి, సుబ్బయ్య చారి, ఇంద్ర చారి వంగల రమేష్ చారి, సంకోజు మణికంఠ చారి తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ లేనందున వైన్స్ ను సిజ్




**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగుడా SVD వైన్స్ ను ట్రేడ్ లైసెన్స్ లేనందున మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి వైన్స్ ను సిజ్ చేయడం జరిగింది. శనివారము నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగుడా SVD వైన్స్ ను ట్రేడ్ లైసెన్స్ లేనందున వైన్స్ ను సిజ్ చేయడం జరిగింది అలాగె మారో రెండు షాపులను సీజ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు.. పోచారం మున్సిపల్ పరిధిలోని దుకాణదారులు అందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని తిసుకొనిచో కటిన చర్యలు ఉంటాయని తెలిపారు ఈ రోజు కమిషనర్ గారి ఆదేశాల మేరకు ట్రేడ్ లైసెన్స్ లేనందున SVD వైన్స్ ను సీజ్ చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ మున్సిపల్ సూపర్ వైజర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని సాంస్కృతి టౌన్షిప్, నరపల్లి, పొచరం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు శనివారం పొచరం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మందాడీ సురేందర్ రెడ్డి అధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా సంస్కృతి టౌన్షిప్ లో మొక్కలు నాటి మున్సిపల్ సిబ్బందికి మందులు, అరటి పళ్ళు పంపిణీ చేశారు. అలాగే నారపల్లిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్య నాయక్, ప్రధాన కార్యదర్శి నల్ల వెల్లి శేకర్ ముదిరాజ్, కౌన్సిలర్స్ బెజ్జంకి హరిప్రసాద్ రావు, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలి, దాసరి శంకర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆబ్బవతి నారసింహ, మోటు పల్లి శ్రీనివాస్, శుర్వి శ్రీనివాస్, బైరా ఐలయ్య, పంగా అయోధ్య మందాడి నరేందర్ రెడ్డి, అజమ్, పరుశురాం, కొమ్ము రెడ్డీ శ్రీనివాస్ రెడ్డి, రామారావు, పాండు, లక్ష్మణ్, ప్రవీణ్, నజీర్, ఉపేందర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే

- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టి
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు మాత్రమే "ఖాకీలు" కాదు.
- డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు : మనసాని కృష్ణారెడ్డి.

**జయభేరి, హైదరాబాద్:**

ఫోర్త్ ఎస్టేట్గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్లు ప్రవేశపెట్టిందని డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మనసాని కృష్ణారెడ్డి అన్నారు. రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించదంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్బెడ్రూంల ఆశతో అక్రిడిటేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారనే ఆరోపణలున్నాయి. అంటే కేవలం బస్పాస్గా ఉన్న అక్రిడిటేషన్ని ఈ పాలకులే డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది.

ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక



మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించ రాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరవపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే పాత్రికేయులుపై చర్యలు తీసుకుంటామని కొందరు అధికారులు, ఖాకీలు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న అధికారులు, పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి.



## నర్సరీ లను పరిరక్షించాలి.. ఎంపీడీఓ

**జయభేరి, టేకులపల్లి :**

టేకులపల్లి, ప్రీగల్లపాడు,రంపురం, కొత్త తండా, ముత్యలాంపాడు, సులానగర్ గ్రామ పంచాయతీల లో శనివారం తెలంగాణకు హరితహారం పథకం లో భాగంగా ఏర్పాటుచేసిన నర్సరీలను టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రవీంద్రా రావు పరిశీలించడం జరిగింది. ప్రతి నర్సరీలో అన్ని విత్తనాలు మొలకెత్తే విధంగా పెంచాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు పెట్టాలని, కలుపు లేకుండా చూడాలని సిబ్బంది ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గణేష్ గాంధీ, అదనపు కార్యక్రమ అధికారి కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, లక్ష్మి నారాయణ, సందీప్, సౌజన్య, పవిత్ర, మరియు సాంకేతిక సహాయకులు చంద్మాల్, సురేష్, భీముడు, స్వప్న, ధనలక్ష్మి, క్షేత్ర సహాయకులు లకన్, సాగర్, రామచందర్, సరితలు పాల్గొన్నారు.

# నవోదయ మోడల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

- ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**జయభేరి, చింతపల్లి :**

మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ నవోదయ మోడల్ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం వేసే ప్రతి అడుగు మన పిల్లలకు మార్గదర్శకం కావాలి మనం చేసే ప్రతి పని వారిని చక్కని సమాజం దిశగా నడిపించాలి అని ఆయన అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి అని ఆయన అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని ఆయన అన్నారు.రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయి అని ఆయన అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి అని ఆయన సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు.ఉపాధ్యాయులు అయిన విద్యార్థులకు బహుమతులు కంకణాల వెంకట్ రెడ్డి అందజేశారు.అనంతరం పాఠశాల యాజమాన్యం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుర్మేడు యం.పి.టి.సి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు వంశీ,పండు, సంధ్య,నదియా,కావ్య,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సిహ్మ,మహేష్,తదితరులు పాల్గొన్నారు.







## సుదీర్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు

**జయభేరి, మేడిపల్లి :**

మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి అన్న పుట్టినరోజు సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్, రంజిత్ రెడ్డి, రమేష్, పవన్ గౌడ్, యాసారం నాగేష్, ఐలేష్ యాదవ్, మజర్, కవిడె కుమార్, భాస్కర్, సోమయ్య, నాగరాజు, జంగా చారీ, వంగూరి పరమేష్, వేణుగోపాల్ రెడ్డి, మణిరం నాయక్, సైదానాయక్, విజయందర్ రెడ్డి, ఉదయ్ రాజ్ గౌడ్, అంజిరెడ్డి, శ్రీనివాస్, నగేష్, సుదీర్, శ్రీకాంత్ పటేల్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, NNK దుర్గ, శారద, రవళి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు, NSUI నాయకులు, మహిళా నాయకులు కపాల్గొనడం జరిగింది.

# జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో (కులగణన) పై తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బిల్లు ను ఏకపక్షంగా ఆమోదించటం జరిగింది. అందులో భాగంగా బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుంది. కావున జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్, రంజిత్ రెడ్డి, రమేష్, పవన్ గౌడ్, యాసారం నాగేష్, ఐలేష్ యాదవ్, మజర్, కవిడె కుమార్, భాస్కర్, సోమయ్య, నాగరాజు, జంగా చారీ, వంగూరి




పరమేష్, వేణుగోపాల్ రెడ్డి, మణిరం నాయక్, సైదానాయక్, విజయందర్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్,నగేష్,సుదీర్,శ్రీకాంత్ పటేల్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, NNK దుర్గ, శారద, రవళి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు, NSUI నాయకులు, మహిళా నాయకులు కపాల్గొనడం జరిగింది.

## నూతన కమిషనర్ కు సన్మానం



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన త్రిలేశ్వర్ రావుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్, రంజిత్ రెడ్డి, రమేష్, పవన్ గౌడ్, యాసారం నాగేష్, ఐలేష్ యాదవ్, మజర్, కవిడె కుమార్, భాస్కర్, సోమయ్య, నాగరాజు, జంగా చారీ, వంగూరి పరమేష్, వేణుగోపాల్ రెడ్డి, మణిరం నాయక్, సైదానాయక్, విజయందర్ రెడ్డి, ఉదయ్ రాజ్ గౌడ్, అంజిరెడ్డి, శ్రీనివాస్, నగేష్, సుదీర్, శ్రీకాంత్ పటేల్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, NNK దుర్గ, శారద, రవళి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు, NSUI నాయకులు, మహిళా నాయకులు కపాల్గొనడం జరిగింది.



# పుష్పా ఫ్రాంచైజ్‌లో మరో సినిమా..

ప్రతిష్ఠాత్మక బెర్లిన్ 74వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో భారతీయ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌ని వరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బెర్లిన్‌లో జరుగుతున్న చిత్రోత్సవాల్లో బన్నీ పాల్గొంటున్నారు. ఇదిలావుంటే.. ఈ చిత్రోత్సవాల్లో 'పుష్ప ది రైజ్' చిత్రాన్ని కూడా ప్రదర్శించనుండటం విశేషం. ఈ సందర్భంగా బన్నీ 'పుష్ప' ఫ్రాంచైజ్‌పై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. 'విదేశాలలోని ప్రేక్షకుల మనోభావాలను కూడా దృష్టిలో పెట్టుకొని సినిమాలు చేయాల్సిన అవసరం ఇప్పుడు మాపై ఉంది. ఈ చిత్రోత్సవాల్లో 'పుష్ప'ను ప్రదర్శించనున్నారన్న విషయం తెలిసినప్పట్నుంచీ నాలో తెలియని ఉత్సాహం. 'పుష్ప'ను ఎలా ఆదరిస్తారో చూడాలనుకుంటున్నా. 'పుష్ప' నా కెరీర్‌కే ప్రత్యేకం. పార్ట్2 నే కాదు. 'పార్ట్3' కూడా చేయాలనుకుంటున్నాం. అన్నీ అనుకూలిస్తే చేసే అవకాశం కూడా లేకపోలేదు. కొనసాగించడానికి తగిన స్టఫ్ ఈ కథలో ఉంది. ఆలోచనలు కూడా ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే మలిభాగంలో పాత్రల మధ్య సంఘర్షణ బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్‌సింగ్ షెకావత్‌ల పాత్రల మధ్య వచ్చే సన్నివేశాలు థ్రిల్‌కి గురిచేస్తాయి' అంటూ చెప్పుకొచ్చారు బన్నీ. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' చిత్రం అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్‌ని కట్టబెట్టింది. అంతేకాక, జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడిగా నిలబెట్టింది. ఇప్పుడు అదే సినిమా ప్రతిష్ఠాత్మక బెర్లిన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శింపబడటంతో అల్లు అర్జున్ ఖ్యాతి ప్రపంచానికి చాటినట్లయింది.



# చిన్నపిల్లలా భోరున ఏడ్చేసిన నోరా ఫతేహీ..

బాలీవుడ్ నటి నోరా ఫతేహి ఇటీవల ఓ ప్రమాదం నుంచి బయట పడింది. నటుడు విద్యుత్, నోరా జంటగా నటించిన 'క్రాక్' సినిమా షూటింగ్‌లో ఈ సంఘటన జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది. ఓ యాక్షన్ సన్నివేశంలో రోప్ వల్ల ఆమెకు గాయాలయ్యాయి. 'అప్పుడేం జరిగిందో నాకు అర్థం కాలేదు. రోప్ గట్టిగా చుట్టుకుంది. బ్యాలెన్స్ కోల్పోయి నేను వెనక్కి పడిపోయాను. రోలర్ బ్లేడ్స్ ముందుకు కదలడం వల్ల గాయం పెద్దదే అయింది. ఆ క్షణం ఏమైపోతుందో అని భయపడ్డా' అని ఆనాటి సంగతిని పంచుకుంది నోరా. 'ప్రమాదం తర్వాత షూటింగ్ స్పాట్‌లో గంభీరంగా ఉండటానికి ప్రయత్నించా. కాసేపటికి చిన్నపిల్లలా భోరున ఏడ్చేశా' అని గుర్తు చేసుకుంది. ఆదిత్య దత్ దర్శకత్వంలోని 'క్రాక్' ఈనెల 23న విడుదల నుంది.



# సినిమాల ఎంపికలో వారిని స్ఫూర్తిగా తీసుకుంటా..

తెలుగులో తన అరంగేట్ర చిత్రం 'సీతారామం' ఎన్నో గొప్ప జ్ఞాపకాలను మిగిల్చిందని, ఆ సినిమాలోని సహ నటులు దుల్కర్ సల్మాన్, రష్మిక మందన్న ద్వారా కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపుకు నోచుకొని ఈ భామ 'సీతారామం' చిత్రంతో ఒక్కసారిగా అగ్ర నాయికల జాబితాలోకి చేరింది. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళంలో ఈ అమ్మడికి భారీ అవకాశాలొస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ 'సీతారామం' సినిమా సంగతులను పంచుకుంది. 'రష్మిక మందన్న ఎనర్జీని చూస్తే నిజంగా ఆశ్చర్యమేస్తుంది. ఎన్ని గంటలు పనిచేసినా ఆమెలో అలసట కనిపించదు. ఇక పాత్రల ఎంపికలో ఆమె చాలా ప్రత్యేకం. 'సీతారామం'లో అఫ్రీన్ వంటి క్యారెక్టర్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి. ఆ పాత్రను ఆమె తప్ప మరెవరూ చేయలేరు' అంటూ పొగడ్తల్లో ముంచెత్తింది. దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ... ఏ భాషలో మంచి పాత్ర దొరికినా వెంటనే ఒప్పుకోవడం సినిమా పట్ల ఆయనకున్న పాషన్‌కు నిదర్శనమని, ఏ జోనర్ చిత్రంలోనైనా ఆయన పర్‌ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటుందని పేర్కొంది. కెరీర్‌పరంగా తాను వారిద్దరిని స్ఫూర్తిగా తీసుకొని సినిమాలను ఎంపిక చేసుకుంటున్నానని మృణాల్ ఠాకూర్ చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నది. ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలకానుంది.

# మహాశివరాత్రికి భీమా

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకత్వంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా శివరాత్రి కానుకగా మార్చి 8 న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో గోపీచంద్ పర్‌ఫార్మెన్స్ మరో స్థాయిలో ఉంటుంది. యాక్షన్ ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయి. అత్యుత్తమ సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అజ్జు మహంకాళి, దర్శకత్వం: ఏ. హర్ష.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com